

పెగడపల్లి : ఏడుమోటలపల్లి గిరిజన తండాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



వెల్గటూర్: దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు.

# ఈశ్వర్‌ను గెలిపించుకోవాలి

**కారు గుర్తుకు ఓటేసి మరోసారి కొప్పులకు అవకాశం ఇవ్వాలని గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం**



ధర్మారం: బొమ్మారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

పెగడపల్లి, నవంబర్ 4: ఏడుమోటలపల్లి గిరిజన తండా, రాంభద్రునిపల్లి, రాములపల్లి, మ్యాకవెంకయ్యపల్లి గ్రామాల్లో ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా నాయకులు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రాంత అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు కే రాజేశ్వర్‌రావు, తోట గంగాభవాని-శ్రీనివాస్, ఇనుకొండ లక్ష్మి-మోహన్‌రెడ్డి, ఎంపీటీసీలు మందపల్లి అంజయ్య, చిర్ర రజిత-రమణాకర్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆంజనేయులు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, నాయకులు మాదారపు కరుణాకర్ రావు, నారెడ్డి రాజిరెడ్డి, నగావత్ తిరుపతినాయక్, రాజశేఖర్‌గౌడ్, రాజమల్లు, సత్యనారాయణరెడ్డి, విజయ్‌యాదవ్, జీవన్‌నాయక్, మహేశ్, నరేశ్, తిరుపతి, లచ్చయ్య, మాధవరెడ్డి తదితరులున్నారు.

వెల్గటూర్, నవంబర్ 4: ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఓ దివ్యాంగుడిని కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించగా మా గోడు పట్టించుకున్న ఏకైక ముఖ్యమంతి కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ అని, మేమేప్పుడూ వారికే ఓటెస్తామని అన్నారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రియాజ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చొప్పదండి బుచ్చిలింగం, ఉపాధ్యక్షుడు గౌరి చిరంజీవి, నాయకులు పడిదం వెంకటేశ్, గాదం భాస్కర్, దుర్గం కృష్ణ, బత్తిని భరత్, ఆరెల్లి బాబురాజ్ ఉన్నారు.

ధర్మారం, నవంబర్ 4: ధర్మారం మండలం బొమ్మారెడ్డిపల్లిలోని దళిత వాడల్లో దళిత సంఘం, బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భాఈ మెజార్టీతో గెలించాలని కోరారు. కార్యక్రమంలో దళిత సంఘం, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకులు పెర్క భానేష్, సుంచు మల్లేశం, బొల్లి నందయ్య, దూడ సురేశ్, ఇరుగురాళ్ల రాజ నర్సయ్య, ముల్కల సతీశ్, కుశనపెల్లి మల్లేశం, గౌరీచంద్, పార్నంది రాజ్ కుమార్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా

# గెలుపు కొప్పులదే..

**నియోజకవర్గం అంతటికీ ఒకేసారి దళితబంధు ఇస్తామని ప్రకటించడంపై సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు**

**విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ధర్మపురి, నవంబర్ 4: కాంగ్రెస్ పార్టీ ఎన్ని జిమిక్కులు చేసినా ఈ సారి కూడా గెలుపు కొప్పుల ఈశ్వర్‌దేనని ఏఎంసీ చైర్మన్ అయ్యోరి రాజేశ్‌కుమార్, ఆర్బీఎస్ మండల కన్వీనర్ సౌళ్ల భీమయ్య ధీమా వ్యక్తం చేశారు. శనివారం ధర్మపురి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మంత్రి ఈశ్వర్ నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. సీఎం కేసీఆర్ ధర్మపురి పర్యటనలో భాగంగా నియోజవర్గంలోని దళితులందరికీ హుజూరాబాద్ తరహాలో ఒకేసారి దళిత బంధు ప్రకటించడం ధర్మపురి ప్రజలపై, ఈ ప్రాంతంపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమాభిమానాలకు నిదర్శమన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలోని దళితుల ఇండ్లల్లో పండుగ వాతావరణం నెలకొన్నదని, పోలింగ్ తేదీ ఎప్పుడు వస్తుందా.. ఎప్పుడు కారు గుర్తుపై ఓటు వేద్దామా అని ఎదురుచూస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్ గతంలో జడ్పీ చైర్మన్‌గా, ఉమ్మడి రాష్ట్ర ఎస్సీకార్పొరేషన్ చైర్మన్‌గా ఉండి ఏ ఒక్కరికీ సాయం చేయలేదని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక్క అభివృద్ధి పని లేకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మొగిలి శేఖర్, నాయకులు సంగి శేఖర్, బండి మురళి, రైతు బంధు సమితి జిల్లా డైరెక్టర్ భారతపు గుండయ్య, దేవస్థానం రెనొవేషన్ కమిటీ డైరెక్టర్ వేముల నరేశ్, కో ఆప్షన్ సభ్యుడు అప్పాల వసంత్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రాజేశ్ తదితరులున్నారు.

## నేడు మంత్రి ఈశ్వర్ పర్యటన

ధర్మారం, నవంబర్ 4: ఎన్నికల ప్రచారంలో భాగంగా ధర్మపురి అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, కొప్పుల ఈశ్వర్ ఆదివారం ధర్మారం మండలంలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించనున్నట్లు నంది మేడారం ప్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ధర్మారంలో రైతుల సమావేశం, గంగాదేవి గుడి వద్ద గంగపుత్రులతో ఆత్మీయ సమావేశానికి మంత్రి హాజరవుతారని వివరించారు. మధ్యాహ్నం 2 గంటలకు కటికెనపల్లిలో, 3:30 గంటలకు చామనపల్లిలో, 4:30 గంటలకు న్యూ కొత్తపల్లిలో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు.

## వయోవృద్ధులు పోలింగ్‌లో పాల్గొనాలి

జగిత్యాల టౌన్, నవంబర్ 4: అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌లో ప్రతి వయోవృద్ధుడు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. 80 ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు ఇంటి వద్దే ఓటు వేసే సౌకర్యం కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. శనివారం జిల్లా కేంద్రంతో పాటు కోరుట్ల, మెట్‌పల్లి డివిజన్లు, మండల కేంద్రాల్లో అసోసియేషన్ సభ్యులు ఇంటింటికీ తిరుగుతూ వికలాంగులు, వయోవృద్ధులకు అవగాహన కల్పించారు. ఈ నెల 7వ తేదీ లోగా సంబంధించిన బూత్ లెవల్ అధికారి (బీఎల్‌వో)కు 12డీ ఫారం ద్వారా దరఖాస్తు చేసుకొని సంబంధిత తహసీల్దార్ కార్యాలయంలో సైతం సమర్పించే వీలుంటుందన్నారు. కార్యక్రమంలో గౌరిశెట్టి విశ్వనాథం, బొల్లం విజయ్, హన్మంత్‌రెడ్డి, వీ ప్రకాశ్‌రావు, పీ అశోక్‌రావు, బొబ్బాటి కరుణ, రాజగోపాల్‌చారి, దేవేందర్‌రావు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ వినియోగంపై అవగాహన

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 4: పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగంపై కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, డిప్యూటీ ఎన్నికల అధికారిణి బీఎస్ లత సంబంధిత అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ పడాల తిరుపతి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించే వివరాలపై నోడల్ అధికారులకు వివరించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నరేశ్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరికలు

**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్**

జగిత్యాల కలెక్టరేట్, నవంబర్ 4: చల్‌గల్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు అబ్బారి మల్లేశంగౌడ్, 50 మంది యువకులు, కండ్లపెల్లి మాజీ సర్పంచ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గిరిమల్ల రాజయ్య మోతె రోడ్డులోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో చల్‌గల్, కండ్లపెల్లి సర్పంచులు ఎల్ల గంగనర్సురాజన్న, రజిత-శేఖర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆసిఫ్, ఉప సర్పంచులు పద్మ-తిరుపతి, బొడ్డు బుచ్చన్న, గ్రామాధ్యక్షుడు పూదరి శ్రీనివాస్, ఏఎంసీ డైరెక్టర్ పులిశెట్ట శ్రీనివాస్, ఏఎంసీ మాజీ డైరెక్టర్ మహేశ్, షకీల్, షేర్, శేఖర్, చందు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

### 15వ వార్డు అభివృద్ధి కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల 15వ వార్డులో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఏర్పాటు చేసిన కరపత్రాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. 15వ వార్డులో చేసిన అభివృద్ధికి అందించిన నిధులు, చేసిన కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అందుతున్న లబ్ధి, లబ్ధిదారుల వివరాలతో కూడిన కరపత్రాన్ని వార్డు కౌన్సిలర్ తోట మల్లికార్జున్ రూపొందించగా, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కరపత్రాన్ని రూపొందించిన కౌన్సిలర్ మల్లికార్జున్‌ను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో వార్డుకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### పలువురికి పరామర్శ

జగిత్యాల పట్టణానికి చెందిన పలువురిని ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పరామర్శించారు. జగిత్యాల పట్టణానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గన్నమనేని రాంబాబు ఇటీవలే గుండె సంబంధిత శస్త్ర చికిత్స చేయించుకోగా, ఆయన ఇంటికెళ్లి పరామర్శించారు. 14వ వార్డుకు చెందిన ముద్దం రాజన్న అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు గంగప్రసాద్, కూతురు శేఖర్, చిత్తారి లింగరెడ్డి, ముద్దం మల్లేశం, దొగ్గలి రాజు, నల్వాల శేఖర్ పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ కార్యాలయం ప్రారంభం

రాయికల్, నవంబర్ 4: పట్టణంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రారంభించారు. అంతకుముందు అల్లీపూర్ గ్రామానికి చెందిన మాదాసు రాములు అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హన్మాండ్లు, ఎంపీపీ సంధ్యారాణి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కోల శ్రీనివాస్, వైస్ చైర్మన్ రమాదేవి, సర్పంచ్ స్వప్న-వెంకట్ రెడ్డి, స్నేహలత-హరీశ్, పార్టీ పట్టణాధ్యక్షుడు ఇంతియాజ్, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, ఎంపీటీసీ విజయలక్ష్మి -వెంకటేశ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు వెంకటేశ్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రత్నాకర్ రావు, మండల కో ఆప్షన్ సభ్యులు ముఖీద్, ఉప సర్పంచ్ బొంగు రాజు, నాయకులు రాజేందర్, శేఖర్, తాటిపాముల అంజయ్య, సాగర్, మల్లేశం, చిన్నమల్లయ్య, నవీన్, ఉయ్యాల విజయ, శారద, వంశీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బతికపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం సమత

పెగడపల్లి, నవంబర్ 4: మద్దులపల్లి, బతికపల్లి, రాంభద్రునిపల్లి, ఐతుపల్లి, నామాపూర్, ల్యాగలమర్రి గ్రామాల్లో శనివారం సెర్ప్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ఏపీఎం డీ సమత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో స్థల సమస్య ఉన్నందున రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి, తూర్పాల బట్టి నాణ్యంగా తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు మేర్గు శశికుమార్, పిట్టల స్వామి, తిరుపతి, రవికుమార్, వీవోఏలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అజయ్

సారంగాపూర్, నవంబర్ 4: తాళ్లధర్మారం గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో ముస్కు గంగారెడ్డి మృతి చెందగా శనివారం బాధిత కుటుంబాన్ని శ్రీ కృష్ణ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఒగుల అజయ్ పరామర్శించి రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం అందించిన అజయ్‌కు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు తదిరులు పాల్గొన్నారు.